# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 292 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | డిసెంబర్ | 2-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## ఢిల్లీలో ఒంటరి పోరే

- ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ
వచ్చే ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కీలక నిర్ణయం తీసుకొంది. ఇండియా బ్లాక్‌తో పొత్తుకు తాము సిద్ధంగా లేమని.. ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటించారు. "ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్

-మిగతా 2 లో

## మనం గర్జిస్తే..
# ఢిల్లీ పీఠం కదలాలి

- పార్లమెంట్లో చర్చ జరగాలి
- వెనకడుగు వేస్తే ముప్పు తప్పదు
- వర్గీకరణ.. ఐక్యతను దెబ్బతీసే కుట్ర
- ఈ పోరాటం, జోష్ ఇక ఆగొద్దు
- ఇక దేశవ్యాప్త ఉద్యమం తప్పదు
- మాలల 'సింహ గర్జన'లో ఏక్తా అంబేద్కర్ జాతీయ నేత చిరాగ్ పాశ్వాన్




డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )-హైదరాబాద్
మనం గర్జిస్తే ఢిల్లీ పీఠం కదలాలనీ, ప్రధాని సీటుకు వణుకు పుట్టాలని ఏక్తా అంబేద్కర్ జాతీయ నేత బాదానాథ్ పాశ్వాన్ అన్నారు. మాలల సంఖ్య ఎంత ఉందో ముందు తేల్చిందని అన్నారు. అవేవీ చూడకుండా ఎస్సీ వర్గీకరణ చేస్తారని ప్రశ్నించారు. ఈ సభ

-మిగతా 2 లో



## ప్రజావ్యతిరేక శక్తులపై పోరాటమే

- ప్రజాహక్కులను కేంద్రం కాలరాస్తోంది
- స్నేహితుల కోసమే మోడీ తాపత్రాయం
- వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ

డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )వాయనాడ్
కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వాయనాడ్‌లోని మనంతవాడిలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని,

-మిగతా 2 లో




## హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

- అమలుపై ప్రశ్నించి తీరుతాం
- నిర్మాణాత్మక చర్చకైతే మేం సిద్ధం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
- కాంగ్రెస్ పాలనపై బీజేపీ చార్జిషీట్ విడుదల

డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్‌రెడ్డి సర్కారు

-మిగతా 2 లో






## సంక్రాంతి తర్వాత
# రైతు భరోసా

- అసెంబ్లీ సమావేశాల్లో విధివిధానాలపై చర్చ
- మారీచ, సుబాహుల మాటలు నమ్మొద్దు
- కేసీఆర్ చేసిన అప్పులపై ప్రతినెలా రూ.6,500 కోట్లు వడ్డీలు కడుతున్నాం
- అయినా ప్రజాసంక్షేమంలో వెనక్కి తగ్గం
- రాష్ట్రంలో పండే ధాన్యాన్నే రేషన్ దుకాణాల ద్వారా ఇస్తాం సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) హైదరాబాద్
సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామనీ, త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలపై చర్చిస్తామని తెలిపారు. రైతు రుణమాఫీని పూర్తిచేసినట్టే, రైతు భరోసా హామీని కూడా అమలు చేస్తామని స్పష్టంచేశారు. పాలమూరులో జరిగిన రైతు పండుగలో వేలాది మంది రైతులు పాల్గొని ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇచ్చారని చెప్పారు. ఆదివారం

-మిగతా 2 లో




## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

- డాలర్ స్థానంలో కరెన్సీ తేస్తే 100 శాతం పన్నులేస్తా

వాషింగ్టన్
అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికన్ డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే ప్రయత్నాలను విరమించుకోకపోతే బ్రిక్స్ కూటమి, దాని మిత్రదేశాలపై 100 శాతం సుంకాలను విధిస్తానని బెదిరించారు. "మేం నిలబడి చూస్తున్నప్పుడు బ్రిక్స్ దేశాలు డాలర్‌కు దూరంగా

-మిగతా 2 లో

# ఏడుగురు మావోయిస్టులు మృతి

- చల్పాక అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు
- లొంగిపోవాలని హెచ్చరించాం
- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్



డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )ఏటూరునాగారం ఐటీడీఏ
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చల్పాక అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం 4గంటల ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీస్ బలగాలు, యాంటీ మావోయిస్టు స్క్వాడ్ అడవుల్లో జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. డిసెంబర్ 2 నుంచి 8 వరకు మావోయిస్టు వారోత్సవాలను జరుపుకోవాలని

-మిగతా 2 లో



## తెగని మహా పంచాయితీ

- పదవుల పంపకంపై మహాయుతిలో పేచీ
- బీజేపీ అధిష్టానం వైపు అందరి చూపు

డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) ముంబయి
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి మెజార్టీ వచ్చినా.. సర్కార్ ఏర్పాటుకు ఢిల్లీ వైపే చూస్తోంది. పదవుల పంపకాల్లో పేచీ బీజేపీ అధిష్టానానికి తల బొప్పికడుతోంది.సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉన్నది.మహాయుతి కూటమిలోని నేతలు పైకి నవ్వుతూ స్టేట్‌మెంట్లు ఇస్తున్నా..లోనమాత్రం కుతకుతలాడిపోతున్నారు.ఈ అసమ్మతి ఏవిధంగా చల్లార్చాలని మోడీ, అమిత్‌షా సమాలోచనలు చేస్తున్నా..ఈ రచ్చ ఎక్కడికి దారితీస్తుందోనన్న

-మిగతా 2 లో

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాపై మారీచ, సుబాహులు (బీజేపీ, బీఆర్ఎస్) చెప్పే రాక్షస మాటలు విని ఆగం కావొద్దని రైతాంగానికి హితవు చెప్పారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా సొమ్మును ఖాతాల్లో వేస్తామనీ, ఇందిరమ్మ ప్రభుత్వంలో సోనియమ్మ గ్యారెంటీ అమలై తీరుతుందనీ, ఆ బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. వాస్తవాల ప్రాతిపదికగా తమ ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో, రూ.69 వేల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత, మాజీ సీఎం కేసీఆర్ నుంచి తిరిగి కాంగ్రెస్ అధికారం చేపట్టేనాటికి రూ.7 లక్షల కోట్ల అప్పుతో మా చేతికొచ్చిందని వివరించారు. ఈ అప్పుకు ప్రతినెలా దాదాపు రూ.6,500 కోట్లను కేవలం వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థికమంత్రులు టీ హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లు ఏనాడూ ప్రజలకు చెప్పకపోగా, బంగారు తెలంగాణ సృష్టిస్తున్నామని అబద్ధాలు చెప్పారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ప్రజాసంక్షేమాన్ని విస్మరించలేదనీ, దాన్ని కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నదని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ బకాయి పెట్టిన రూ.7,625 కోట్ల రైతుబంధు సొమ్మును తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించామని గుర్తుచేశారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్, సబ్సిడీ ఎరువులు, మద్దతు ధర, ఉపాధి హామీ పథకం లాంటి వాటితో రైతులను ఆదుకుంటున్నామన్నారు. కేవలం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు రుణమాఫీ చేశామనీ, మహబూబ్‌నగర్‌లో రూ.2,747 కోట్ల రుణమాఫీని నాలుగో విడతలో ఇచ్చామని చెప్పారు. మొత్తంగా 25,35,964 మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ పూర్తి చేశామని వివరించారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 29 రాష్ట్రాల్లో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర లేదనీ, ఆ రికార్డు కేవలం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.3,331 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందనీ, నాలుగున్నరేండ్లు రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ కింద రైతులు రూ.8,578.97 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మారీచ, సుబాహులు (బీజేపీ, బీఆర్ఎస్) సన్న వడ్లకు రూ.500 బోనస్‌పై అపోహలు సృష్టించారని విమర్శించారు. సన్న వడ్లు పండిస్తే, బోనస్ ఇస్తామని తాము చెప్తుంటే, దాన్ని వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని తెలిపారు. వచ్చే సీజన్‌లో కూడా రూ.500 బోనస్ కొనసాగుతుందని తేల్చిచెప్పారు. తెలంగాణ సోనా, బీపీటీ,హెచ్ఎమ్‌టీ వంటి వంగడాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనీ, తెలంగాణ ప్రజలు ఇదే బియ్యాన్ని ఎక్కువగా తింటారన్నారు. ఇక్కడి భూముల్లో పండే ధాన్యాన్నే పేదలకు రేషన్ దుకాణాల్లో ఇవ్వాలనుకుంటున్నామని చెప్పారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు సన్న బియ్యంతోనే భోజనం పెడతామన్నారు. రైతు రుణమాఫీపై అనవసర అనుమానాలు వద్దనీ, రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అయ్యిందని వివరించారు. గుజరాత్‌లో మద్యనిషేధం ఉందని బీజేపీ చెబుతున్నదనీ, అక్కడ ఏ బ్రాండ్‌లు దొరుకుతాయో తీసుకెళ్లి చూపిస్తామని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణతో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆయన గుజరా తీయుల గులాం అని ఇప్పటికే తాను చెప్పానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్రంలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు, వారి ఎన్నికల మ్యానిఫెస్టోలపై చర్చించేందుకు తన ప్రభుత్వంలోని మంత్రులు సిద్ధంగా ఉన్నారంటూ మరో ప్రశ్నకు స్పందించారు

# హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

(మొదటి తరువాయి)

ఏడాదిలో చేపట్టిన అభివృద్ధిపైనా, ఆరు గ్యారెంటీల అమలుపైనా నిర్మాణాత్మకంగా చర్చించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. సీఎం తన మాటతీరు మార్చుకోకపోతే మాత్రం చర్చకు రాబోమని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్‌ను ఆయన విడుదల చేశారు. కేసీఆర్ రేవంత్‌రెడ్డి సర్కారు కూడా కేసీఆర్ పాలన బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని చెప్పారు. డిసెంబర్ 9న చేస్తామన్న రుణమాఫీ నేటికీ పూర్తిచేయలేదనీ, రైతుభరోసా డబ్బులు వేయలేదని విమర్శించారు. మ్యానిఫెస్టోలో పది పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైందని నిలదీశారు. కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. ఫార్మా సిటీకి వ్యతిరేకంగా అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పోరాటం చేసిందనీ, ఇప్పుడు బీఆర్ఎస్ బాటలో రేవంత్ సర్కారు వెళు న్నదని చెప్పారు. యువ వికాసం ఉత్తమాటగా మిగిలిందనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదనీ, రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు కానరాకుండా పోయిందని విమర్శించారు. పాఠశాలల్లో పిల్లలకు కనీసం నాణ్యమైన భోజనాన్ని అందించలేని స్థితిలో రాష్ట్ర సర్కారు ఉందన్నారు. 18 ఏండ్లు దాటిన విద్యార్థినులకు స్కూటీలు ఏవని ప్రశ్నించారు. రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీ ఉత్తిమాటగానే మిగిలిందన్నారు. మహిళలకు, ఆటోడ్రైవర్లకు, యువతకు, దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో పదేండ్లుగా ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం..రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తాం హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని నిలదీశారు. మూసీ ప్రక్షాళన భూ దందా కోసమే చేస్తున్నారనీ, అందుకే పేదల ఇండ్లు కూల్చుతున్నారని ఆరోపించారు. వస్తున్న ఆదాయానికి మించి అప్పులు చేస్తూ దుబారా ఖర్చులు పెడుతున్నదని విమర్శించారు. కుల గణనకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. భూసేకరణ చేపట్టే సమయంలో పద్ధతి ప్రకారం నడుచుకోవాలనీ, రైతులతో మాట్లాడి పరిష్కారం చేసుకోకుండా రైతులపై దాడులా అని ప్రశ్నించారు.

# మనం గర్జిస్తే.. ఢిల్లీ పీఠం కదలాలి

(మొదటి తరువాయి)

మాల సామాజిక వర్గంలో జోష్ నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'మాలల సింహ గర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయంపై మాల అడ్డుకుంటారనే విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలిసిపోయిందన్నారు. ఇదే స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తే. ఈ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో మాలల గురించి చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా పోరాటాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీలో కాదు. ఢిల్లీలో చర్చ జరగాలన్నారు. దిశగా కార్యాచరణ అమలు చేయాలని మాల సామాజికవర్గం నేతలకు పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే మోడీ కుర్చీ కదలాలని నినదించారు. మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదన్నారు. దేశంలోనే ఇంత మంది మాలలు ఒకే చోట చేరడం ఇక మొదటిసారి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మైదానానికి తరలి వచ్చినట్టే ఢిల్లీకి రావాలని కోరారు. తాము అండగా ఉంటామని తెలిపారు. మాలల హక్కులను కాలరాసేలా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగానే అలాంటి మాలల పోరాటం అని స్పష్టం చేశారు. మాలల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దేశవ్యాప్త ఉద్యమం తప్పదనీ, అందుకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఐక్యతను దెబ్బ తీసే కుట్ర: ఎంపీ మల్లు రవి

ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కి వ్యతిరేకంగా ఉందని ఎంపీ మల్లు రవి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై మాలల పోరాటమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు లేకుండా చేయాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. షెడ్యూల్ కులాలను ఆదుకునేందుకు అంబేద్కర్ రిజర్వేషన్లు తెచ్చారని గుర్తు చేశారు. రిజర్వేషన్ ఫలాల వల్లనే సమాజంలో ఎస్సీలు కొంత ముందుకువచ్చారని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ మనల్నీ ఇంకా వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కూడా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాలడ్ చేశారు.

వెనక్కి తగ్గేదేలేదు: ఎమ్మెల్యే వివేక్

మాలల సింహ గర్జన మీటింగు ఎంతో మంది అవహేళన చేశారని వివేక్ చెప్పారు. కానీ సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాలు నుంచి పెద్దఎత్తున తరలివచ్చి సభను సక్సెస్ చేశారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మన గౌరవాన్ని మనమే కాపాడుకోవాలని కోరారు. కుల వివక్ష చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు రిజర్వేషన్లు కల్పించారని.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు నాగరాజు, వినోద్, నాయకులు జి చెన్నయ్య, మందాల భాస్కర్, గాయకులు రెంజర్ల రాజేష్, గోరటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు కళా బృందాల ప్రదర్శలను ఆకట్టుకున్నాయి.

# తెగని మహా పంచాయితీ

(మొదటి తరువాయి)

భయం కూడా వెంటాడుతోందని పార్టీశ్రేణుల్లో వినిపిస్తోంది. ఓవైపు ఉప ముఖ్యమంత్రికే హోం శాఖను ఇవ్వాలని శివసేన పట్టుబడుతున్నది. తమ నేత శిండేను పక్కనబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయుంటూ ఆరోపిస్తోంది. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ మాత్రం బీజేపీకే ముఖ్యమంత్రి పదవి అని, ఎన్సీపీ, శివసేనలకు ఉప ముఖ్యమంత్రి పదవులు అని అంటున్నారు. తమ ఊళ్లో ఉన్న ఆపద్ధర్మ సీఎర శిండే మీడియా ముందుకు వచ్చి మా కూటమిలో ఎలాంటి బేధాల్లేవంటున్నారు. ముంబయికి త్వరలో వెళ్తానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పటికే హోంమంత్రి శాఖ కావాలంటున్న శిండే..తనయుడు శ్రీకాంత్ శిండేకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. సీఎం ఎవరో తేల్చకుండానే ఐదో తేదీన ముహూర్తం ఖరారు కావటం..ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతున్న నేపథ్యంలో..పదవుల పేచీతో మహాయుతి కూటమి విచ్ఛిన్నం దిశగా అడుగులు వేస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

## ప్రజావ్యతిరేక శక్తులపై పోరాటమే

(మొదటి తరువాయి)

ప్రసంగించారు. ప్రజలకు ఉన్న హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తులపై తాము ఎంతో కాలంగా పోరాటం చేస్తుంటే..ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ప్రజల గురించి కాకుండా తమ స్నేహితుల అభివృద్ధికి మాత్రమే కృషి చేస్తున్నారని ఆరోపించారు. వాయనాడ్‌లో వరదలు సృష్టించిన విలయంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయినా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని అందించట్లేదని మండిపడ్డారు. వాయనాడ్ ఎంపీగా అక్కడి ప్రజల అవసరాలు, హక్కుల కోసం పార్లమెంట్‌లో తన గొంతుకను వినిపిస్తానని..వారి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. మన దేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనం చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి వ్యతిరేకంగా ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ఏజెన్సీలను ఎన్డీఏ ప్రభుత్వం పావులుగా వాడుకుంటూ.. ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. రెండు రోజుల కేరళ పర్యటనలో లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని తిరువంబాడిలోని ముక్కం, నికంబూర్‌లోని కొలై, వండూరు, కొరుకోడ్, మలప్పురం జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఆదివారం మనంతవాడి ప్రాంత ప్రజలను కలిసి, వారి బాగోగులు తెలుసుకున్నారు.

## ఢిల్లీలో ఒంటరి పోరే

(మొదటి తరువాయి)

పొత్తులకు దూరంగా ఉంటుంది. ఒంటరి పోరుకు సిద్ధం అవుతోంది" అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా పంజాబ్‌లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించిన సంగతి తెలిసిందే. 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది.మరోవైపు, ఢిల్లీ ఎన్నికల్లో పొత్తు లేకుండా పోటీ చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ కూడా ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆప్ కూడా ఒంటరి పోరుకు సిద్ధమంటూ తాజాగా తెలిపింది. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఉంది కాబట్టి..చివర్లో కేజ్రీవాల్ తీరు మారవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగా.. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. మెరుపు వేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది.

## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

(మొదటి తరువాయి)

ఉండటానికి ప్రయత్నిస్తున్నాయనే ఆలోచన ముగిసింది" అని ట్రంప్ ఆదివారం ఎక్స్ లో పోస్ట్ చేశారు. ప్రారంభంలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా , దక్షిణాఫ్రికాతో కూడిన బ్రిక్స్ గ్రూప్, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియాలను చేర్చడానికి విస్తరించింది. కొత్త రిజర్వ్ కరెన్సీ కోసం పిలుపునిచ్చిన రష్యా, చైనాల ప్రమేయంతో డాలర్‌కు ప్రత్యామ్నాయా లను సృష్టించడం గురించి బ్రిక్స్ ఆలోచిస్తోంది. గత ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగిన సమ్మిట్‌లో, రష్యాలోని కజాన్‌లో జరిగిన అక్టోబర్‌లో జరిగిన సమ్మిట్‌లో బ్రిక్స్ కరెన్సీ ప్రతిపాదనపై చర్చించినట్టు మీడియా నివేదించింది. "ఈ దేశాలు కొత్త బ్రిక్స్ కరెన్సీని సృష్టించవు లేదా శక్తివంతమైన యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి మరే ఇతర కరెన్సీని తిరిగి ఇవ్వవు. అలాచేస్తే 100 శాతం టారిఫ్‌లను ఎదుర్కొంటారు. అంతేకాదు యూఎస్‌లో విక్రయించడానికి వీడ్కోలు చెప్పాలని సూచించారు. ఈ దేశాల నుంచి మాకు నిబద్ధతతో కూడిన ఆర్థిక వ్యవస్థ" అవసరమని అని ట్రంప్ ఆదివారం అన్నారు. అక్టోబర్ బ్రిక్స్ సమ్మిట్‌లో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాశ్చాత్య దేశాలు ఆంక్షల ద్వారా డాలర్‌ను "ఆయుధీకరణ" చేస్తున్నాయని విమర్శిం చారు, ఇది "ఈ కరెన్సీపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది . దాని అధికారాలను తగ్గిస్తుంది" అని అన్నారు. "డాలర్‌ను ఉపయోగించడానికి నిరాకరించేది మేము కాదు%ో% మేము ప్రత్యామ్నాయాల కోసం వెతకవలసి వస్తుంది" అని పుతిన్ జోడించారు. అయితే, డాలర్‌ను భర్తీ చేసే అవకాశాలను ట్రంప్ తోసిపుచ్చారు. "అంతర్జాతీయ వాణిజ్యంలో యూఎస్,బ్రిక్ దేశాలు భర్తీ చేసే అవకాశం లేదు. ఏ దేశం ప్రయత్నించినా అమెరికాకు వీడ్కోలు పలకాలి" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా టారిఫ్ బెదిరింపులు మెక్సికో, కెనడా ,చైనాలకు ఈ వారం ప్రారంభంలో ట్రంప్ జారీ చేసిన ఇలాంటి హెచ్చరికలను ప్రతిధ్వనిస్తున్నాయి.

## ఏడుగురు మావోయిస్టులు మృతి

(మొదటి తరువాయి)

మావోయిస్టులు కరపత్రాలను విడిచివెళ్లిన సంఘటన తెలిసిందే. కాగా మావోయిస్టు వారోత్సవాలను పోలీసులు భగం చేసేందుకు గుత్తికోయ గుడాలు, అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో జల్లడ పడుతున్నారు.

ఈ క్రమంలో అడవుల్లో మోహరించిన గ్రేహౌండ్స్ దళాలకు పులకమ్మ వాగు సమీపంలోని అడవిలో మావోయిస్టులు ఎదురుపడటంతో హోరాహోరీగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమ య్యారు. మృతులు.. ఇల్లందు, నర్సంపేట ఏరియా దళ కమాండర్‌గా పనిచేస్తున్న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా చేరమంగి గ్రామానికి చెందిన కురుసం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న (35), ఏటూరునాగారం, మహాదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన గోలపు మల్లయ్య అలియాస్ మధు(43), ఏసీఎంగా పనిచేస్తున్న బీజాపూర్ జిల్లా ఉసురు గ్రామానికి చెందిన ముసాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), బైరాంఘర్ గ్రామానికి చెందిన ఏసీఎం ముసాకి జమున(23)గా గుర్తించారు. అలాగే, పార్టీ సభ్యులుగా పనిచేస్తున్న ఇంద్రావతికి చెందిన జై సింగ్ (25), బీజాపూర్ జిల్లా గంగులూరు గ్రామానికి చెందిన కిషోర్ (22), ఉసూర్ గ్రామానికి చెందిన కామేష్ (23)గా పోలీసులు నిర్ధారించారు. రెండు ఏకే 47లతోపాటు మందు గుండు సామగ్రి, ఆయుధాలు భారీగా లభించినట్టు తెలిసింది. పదేండ్లకు ముందు ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం అడవుల్లో ఎన్‌కౌంటర్లు భారీగా జరిగేవి. కాగా పది సంవత్సరాలపాటు నిశ్శబ్దంగా ఉన్న గిరిజన పల్లెల్లో ఒక్కసారిగా తుపాకుల మోత వినబడటంతో మళ్లీ అలజడి మొదలైంది. లొంగిపోవాలని హెచ్చరించాం : ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ మావోయిస్టులు మారుమూల పల్లెలో తలుదాచుకున్నారనే సమాచారం మేరకు పోలీస్ గ్రేహౌండ్స్ దళాలు పల్లెలు, అడవుల్లో సోదాలు చేపట్టి నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు.

# అమావాస్య ... అన్నదానం






ఎల్బీనగర్,డిసెంబర్ 1 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
మానవులుగా మనకు ఎవరు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటాం .... కానీ కడుపునిండా అన్నం పెడితే మాత్రం ఏమి కావాలని అడగరని నిరూపిస్తున్నారు హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ...హసినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెదలకు ప్రతి నెల అమావాస్య రోజున కడుపునిండా అన్నం పెడుతున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానవులుగా మనకు ఎవరు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటాం .... కానీ కడుపునిండా అన్నం పెడితే మాత్రం ఏమి కావాలని అడగరని నిరూపిస్తున్నారు హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం సభ్యులు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ హసినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెదలకు ప్రతి నెల అమావాస్య రోజున కడుపునిండా అన్నం పెడుతున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నీలం మధు గుప్త ప్రధాన కార్యదర్శి బీజాల



వేణు గుప్త మాట్లాడుతూ.... హిందూ సంప్రదాయ ప్రకారం ధార్మికంలో అమావాస్య రోజున అన్నదానం చేస్తే ఎంతో పుణ్యఫలమని అన్నదానం చేస్తూ వస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మ పాల్గొని మాట్లాడుతూ....అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని అన్నారు. హస్తినపురం ఆర్యవైశ్య సంఘం సభ్యులు చేసే కార్యక్రమాలను అభినందించారు .అన్నదానము అంటే ఏదో ఒక రకం కాకుండా అన్నం ( వైట్ రైస్) , పులిహోర , పప్పు కూర , చట్నీ సాంబార్ పెరుగుతో అన్నం ... పెడుతున్నారు . ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అలంపల్లి నారాయణ గుప్త , కొమ్మిరిశెట్టి గణేష్ గుప్త మహిళలు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్యకార్యం..

- వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ
-చంద్రమోహన్ నాయర్ (గురుస్వామి) ఆధ్వర్యంలోఅయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కద్తాల మండలం
-మహా పడిపూజకు ముఖ్య అతిథిగా హాజరైన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కడ్తాల్,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
స్వామియే శరణం అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. శరణు ఘోష మధ్య అయ్యప్ప స్వామి మహా పడిపూజ.. పది నెట్టెంబడి పూజలు వైభవంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధారణ స్వాములు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ స్వామి, రావిచేడు మాజీ ఎంపీటీసీ యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కద్తాల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా కేరళకు చెందిన చంద్రమోహన్ నాయర్ (గురుస్వామి) లక్ష్మారెడ్డి (గురుస్వామి) ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అయ్యప్ప మాల ధరించిన స్వాములు, పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్యకార్యం లాంటిదని.. ప్రతి మానవుడు భూమి మీద చేసిన చిన్న చిన్న పాపాలకు ప్రాయశ్చిత్తంగా 41 రోజులపాటు అయ్యప్ప స్వామి మాల ధరించి భక్తిశ్రద్ధలతో అయ్యప్పను కొలిచి తన పాపాలకు విముక్తి పొందాలని సూచించారు. ఈ పది నెట్టెంబడి పూజలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి అభిషేకం మరియు మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో, భజన సంకీర్తనలతో పూజా ప్రాంగణం మార్మోగింది. భక్తి భావాల పెంపుతోనే సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లువెరిస్తాయని అన్నారు. దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్య కార్యమని, అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, అయ్యప్పలు, మాజీ ప్రజా ప్రతినిధులు గోపాల్, విఠలయ్య, సాయిలు, బాలకృష్ణ, వెంకటయ్య, భూపతి, నాని, మహేందర్, డాక్టర్ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

-ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ వి. విజయ లక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ
-ఎయిడ్స్ వ్యాధి 5వ స్థానంలో తెలంగాణ
-ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించండి... ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సరైన చికిత్సలు అందించండి
-మాట్లాడటం వలన, కరచాలము చేయడం వలన, కలసి తిరగడం వలన, కౌగలించుకోవడం వలన మరియు కలసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి రాదు




షాద్ నగర్,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈ రోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ వి. విజయలక్ష్మి జెండాతో ర్యాలీని ప్రారంభించారు. షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్నగర్ లోని గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు ఎయిడ్స్ డే కు సంబంధించిన స్లోగన్లు చెప్పుతూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ర్యాలీని ముందుకు తీసుకువెళ్లారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ లోనీ గాంధీ బొమ్మ వరకు నిర్వహించి తిరిగి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం గురించి మాట్లాడుతూ ప్రజలందరూ ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు . మన భారతదేశంలో మొదటి స్థానంలో మీజోరం, రెండవ స్థానంలో నాగాలాండ్, మూడవ స్థానంలో మణిపూర్, నాలుగవ స్థానము ఆంధ్రప్రదేశ్ మరియు ఐదవ స్థానంలో మన తెలంగాణ ఉంది అని తెలియజేశారు. అందువలన మన తెలంగాణలో వైద్య సిబ్బంది ఎయిడ్స్ వ్యాధిపై ఇంకా సంపూర్ణమైన అవగాహన ప్రజలకు కలిగించాలని ర్యాలీకి వచ్చిన ఏఎన్ఎం లకు మరియు ఆశలకు చెప్పారు. ఎయిడ్స్ వ్యాధి వచ్చినవాళ్లు సరైన చికిత్స తీసుకుంటే భయపడవలసిన అవసరం లేదు అని తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సురక్షితము లేని శృంగారం ద్వారా ( సంభోగము) వలన, కలుషితమైన రక్తము మరియు సూదుల వలన ఎయిడ్స్ వ్యాధి వస్తుందని తెలియజేశారు , ఎయిడ్స్ వ్యాధితో కూడిన స్త్రీ గర్భము ధరించినట్లయితే పుట్టబోయే బిడ్డకు కూడా తల్లి ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాపిస్తుందని చెప్పారు. కానీ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారితో మాట్లాడటం వలన, కరచాలము చేయడం వలన, కలసి తిరగడం వలన, కౌగలించుకోవడం వలన మరియు కలసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి రాదు అని జే శ్రీనివాసులు తెలియజేశారు.. ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించే బాధ్యత మన అందరి పైన ఉంది అని ఏఎన్ఎం లకు ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఎమ్. ఎల్. హెచ్ పి వైద్య అధికారిని ప్రవీణ, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, మరియు రమేష్, రవికుమార్,మల్లేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బూర్గుల మరియు చించోడు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## మాలలు సింహ గర్జనకు బయలుదేరిన మాల మహానాడు నాయకులు



ఆమనగల్లు,డిసెంబర్ 1 నీలగిరి ఎక్స్ప్రెస్
ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహగర్జనకు స్థానిక చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహాలను పూలమాలవేసి నివాళులు అర్పించి మాల మహానాడు నాయకులు కాలే.మల్లయ్య గారు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కాలే మల్లయ్య,లండ చంద్రయ్య,గోరేటి నరసింహ,గోరటి దేవేందర్,రమేష్, జగన్,రాజు,చెన్నకేశవులు ,వెంకటేష్,యాదయ్య,యువకులు పాల్గొన్నారు.

## పంతునాయక్ ఆశయాలను సాధిస్తాం



కడ్తాల్,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గిరిజన ముద్దు బిడ్డ, ఆమనగల్ ఉమ్మడి మండల మాజీ ఎంపిపి రమావత్ పంతునాయక్ వర్ధంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రముల ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పంతు నాయక్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ పిలుపునిచ్చారు. కడ్తాల్ మండల కేంద్రములో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల రాఘవేందర్, పంతు నాయక్ చిత్ర పటానికి విగ్రహానికి పూలమాల వేసి, వృద్దులకు మరియు పిల్లలకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, దివంగత నేత పంతు నాయక్ తనయుడు రమావత్ భాస్కర్ నాయక్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ నిర్వహణ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం....

-వీఆర్ఏలు, వీఆర్వోలను ఇతర శాఖలకు పంపడంతో వ్యవస్థ నిర్వీర్యమైంది: వి.లచ్చి రెడ్డి, తెలంగాణ ఉద్యోగుల జెయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్...




హైదరాబాద్, డిసెంబర్ 1,(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వీఆర్ఏ, వీఆర్వో లేకపోవడంతో గ్రామస్థాయిలో నిఘా వ్యవస్థ లేదు. గ్రామస్థాయిలో నిఘా కొరవడడంతో ఇటీవల అధికారులపై దాడులు జరుగుతున్నాయి. మాజీ వీఆర్ఏ, వీఆర్వోల కి మద్దతు ఇస్తుంది చింతించకండి, నేను అక్కడే ఉంటాను అని వి.లచ్చి రెడ్డి అన్నారు. మళ్లీ తర్వాత వ్యవస్థలోకి రాకుండా కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లోని ఉద్యోగుల హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిన్న వీఆర్ఏ, వీఆర్వోలను చెడగొట్టిన వారు సమగ్ర విచారణ జరిపించాలని అని వి.లచ్చిరెడ్డి అన్నారు. బాధ్యులైన హౌసింగ్ సొసైటీల నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అని వి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు.

## ఆర్.టి.సి చోదకుడి ని పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన అనిమోని. శ్రీనివాసులు ఆర్.టి.సి డ్రైవర్కు ఇటీవల యాక్షిడెంట్ జరిగి గాయపడి మేడికోవర్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని అయన వైద్యులకు సూచించారు.

# పాలమూరు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-విలేకరుల సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలమూరు జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వందేళ్ల అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండిలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత నర్సింహా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లు నిధులు జిల్లా అభివృద్ధికి మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారుని, ఉమ్మడి జిల్లాలో వలసల గోస.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఏడాది ముగియకముందే కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో ఆనందం ఖాతాల్లో కనక వర్షం కురుస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తిచేసి 35వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఖానాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కసిరెడ్డి పేర్కొన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వాపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యట నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వేంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి బిక్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, నాయకులు అనంతరెడ్డి, నరేష్ నాయక్, చేగురి వెంకటేష్, శేఖర్ గౌడ్, సత్యం, యాదయ్య గౌడ్, రమచంద్రి నాయక్, జోహార్ లాల్, శబ్బు, జంగిర్ బాబా, ఇమ్రాన్, హిరా సింగ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి



**కేసముద్రం, డిసెంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డు లక్ష్మీ నగర్ లో నివాస ఉంటున్నటువంటి బత్తుల అనూష(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం అనూష మరణానికి తన భర్తే కారణమని ఆరోపిస్తున్నారు.కాగా పోలీసులు మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## షాద్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం



**షాద్ నగర్,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం సోలిపూర్ గ్రామ శివారులో ఉన్న చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో, కార్తీక మాసం చివరి రోజు, అమావాస్య పురస్కరించుకుని అఖండ దీపం మరియు కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కౌన్సిలర్ లత శ్రీశైలం గౌడ్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, కొప్పునూరి ప్రవీణ్, మురళీ మోహన్ (అప్పి), శుక్ల వార్డన్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డి గూడ అశోక్, రాజు, మున్న, వసంత రావు, యాదగిరి, కృష, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# విద్యావ్యవస్థ నిర్వీర్యానికి కారణం పాలకులే.

**-ఉపాధ్యాయ వృత్తి పాఠశాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా కూడా.**

**-(టిడబ్ల్యూజెఎఫ్ )రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ..**




**షాద్ నగర్,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి పాలకులే కారణమని (టీడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అన్నారు షాద్ నగర్ పట్టణంలోని ఉపాధ్యాయుడు డిటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. చంద్రరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యా సదస్సు అభినందన సభకు ప్రొఫెసర్ హరగోపాల్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నేటికీ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు అటెండర్లు లేక ఉపాధ్యాయులే చీపురు పట్టి పాఠశాలలను శుభ్రం చేస్తున్న దుస్థితి ఉందని ప్రభుత్వ పాఠశాలలో కనీసం మంచినీరు మరుగుదొడ్లు మూత్రశాల లేని దుస్థితి వల్ల బాల బాలికలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలను పాలకులు దృష్టిలో పెట్టుకొని పరిష్కరించాలని అన్నారు.. ఉద్యోగ విరమణ అనేది పూలదండలతో శాలువలతో కాదు విద్యా సదస్సుతో సంతోషంనిచ్చింది. డిటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి. చంద్ర రెడ్డి ఉద్యోగ విరమణ అనేది విద్య సదస్సు తో జరగడం తనకు సంతోషాన్నిచ్చిందని అయితే కొందరు ఉద్యోగ విరమణ సందర్భంగా పూలదండలతో శాలువాలతో వివిధ రకాల గిఫ్టులతో జరుపుకుంటారు కానీ ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రస్తుతం సమాజంలో విద్యా వ్యవస్థ ఎలా ఉంది అని సదస్సు నిర్వహించి దానికి ప్రొఫెసర్ హరగోపాల్ లాంటివారితో నిర్వహించడం సంతోషాన్నిచ్చిందని అన్నారు..

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు కొనసాగించేందుకు వైశ్య ప్రముఖులకు బోనాల శ్రీనివాస్ విజ్ఞప్తి



**హైదరాబాద్,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కీర్తి శేషులు కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న సభకు ప్రజా ఏకతా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఒక ముఖ్యమైన విన్నపంతో వైశ్య సమాజ ప్రముఖులను కోరారు. సమాజం అభివృద్ధి కోసం పాటుపడిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు యథావిధిగా కొనసాగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలని వైశ్య ప్రముఖులను ప్రేరేపించారు. విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించడం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, వారసత్వానికి చిహ్నమని శ్రీనివాస్ పేర్కొన్నారు. "వైశ్య సమాజం శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ ఈ దిశగా చైతన్యవంతంగా ముందుకు రావాలి. ముఖ్యమంత్రిని పునరాలోచించేలా మన ప్రయత్నం ఉండాలి," అని ఆయన చెప్పారు.

# కొత్తూరులో ఘనంగా ప్రజాపాలన వారోత్సవాలు



**కొత్తూరు,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బహుమతులు అందజేసిన కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ గెలిచిన సంవత్సర కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్న శుభ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో కొత్తూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రజాపాలన సంబరాలు జరిగాయి. ప్రజా పాలన సంబరాలలో పాల్గొన్న కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ స్కూళ్లలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఎన్నో అవకాశాలు కల్పిస్తూ, టీచర్ల కొరత లేకుండా డీఎస్సీ ద్వారా కొత్త టీచర్లను నియమాకాలు చేస్తూ, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 40% పెంచి, కోట్ల రూపాయలతో పేద విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేస్తూ విద్యాభివృద్ధికి, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ, పేద విద్యార్థిని విద్యార్థులు చదువులకు ఎంతో ప్రోత్సాహకాలు అందిస్తూ, గత పాలకులు లాగా కాకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాల విద్యార్థుల్లాగ ధీటుగా చదువుకుని తమ అద్భుతమైన భవిష్యత్తుకు బాటలు పరుచుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థిని విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలిన నాయకులు



**వెల్దండ,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గంలో మాలల సింహ గర్జన సభకు భారీ స్పందన లభించింది. హైదరాబాదులో జరుగనున్న ఈ సభకు వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు పెద్ద ఎత్తున సమీకరించుకున్నారు. మాల మహానాడు నాయకులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు కలిసి "చలో మాల" కార్యక్రమంలో భాగంగా సింహ గర్జన సభకు బయలుదేరి వెళ్లారు. వెల్దండ మండలంనుంచి హైదరాబాదులో సింహ గర్జన సభకు వెళ్లిన మాల మహానాడు నాయకులు జంగిల్ యాదగిరి, జంగిల్ నిరంజన్, కూన పాండు, జంగిల్ బాబు, వెంకటేష్, శీను, మల్లేష్, ఆలూరి ప్రవీణ్, సిరిసిల్ల గళ్ళ శీను, దార చిన్న, కూన నాని, రవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక వర్ధంతి జయంతిలను నిర్వహించాలి

**-మాజీ గ్రంథాలయ చైర్మన్ బొలమోని లక్ష్మయ్య**




**వనపర్తి,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా వనపర్తి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి జయంతి లను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన అన్నారు. డిసెంబర్ 1/2009 నా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పోలీస్ డ్యూటీలో ఉండి సెల్ టవర్ ఎక్కి, నా... ఈ... చావుతోనైనా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ సర్వీస్ తుపాకీతో కనతపై కాల్చుకొని వీర మరణం పొంది తెలంగాణ తొలి అమరుడైన పోలీస్ పుట్టగొక్కుల కిష్టయ్య ముదిరాజ్, ప్రత్యేక తెలంగాణ వస్తే వెనుకబడిన తరగతుల వారు వెనుకబడిన జాతుల వారు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతారని, బడుగు బలహీన వర్గాల స్థితిగతులను చూస్తూ భరించలేక ఆత్మ బలిదానానికి పూనుకున్నారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు పోలీస్ కిష్టయ్య వీర మరణాన్ని గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వాలు అధికారికంగా వర్ధంతి,జయంతి వేడుకలు నిర్వహించాలని, కిష్టయ్యవిగ్రహం పోలీసులకు స్ఫూర్తిగా ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణంలో విగ్ర ప్రతిష్టాపన చేయాలని,అయన కుటుంబాన్ని ఆర్థికంనో లేదా కుటుంబానికి ఉద్యోగ, ఉపాధిఅవకాశం ఇవ్వాలి అని వారన్నారు ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్,డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ,నందిమల్ల అశోక్,పుట్ట బాలరాజు,నందిమల్ల యాదయ్య,రాగి వేణు,ఎర్ర మన్యం,జానంపేట శ్రీనివాసులు ,ఉందేకోటి నాగేంద్రబొలెముని కృష్ణయ్య ,ఉందే కోటి లక్ష్మయ్య ,నందిమల్ల రమేష్ ,పిట్టల శ్రీనివాస్,దూడల రమేష్ ,సంతోష్ ,రంగం కిష్టయ్య ,ఆంజనేయులు ,అశోక్ పాల్గొన్నారు.

# బిక్కీ ఉత్తమ సలహదారు 2024 అవార్డు కి ఎంపికైన

## లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

**-టి-హబ్ లో ఎంపి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**






**మేడ్చల్, 1, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** హైదరాబాద్‌లో ప్రసిద్ధి చెందిన మరియు ఉత్తమ సాఫ్ట్‌వేర్ శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రం, లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ద2024 సంవత్సరానికి గాను ఉత్తమ సలహాదారుగా ఎంపికయ్యారు. బిఐసిసిఐ, టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి ఈటెల రాజేందర్ ఈ అవార్డును అందజేశారు. బిఐసిసిఐ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యవస్థాపకులను గుర్తించి, వెనుకబడిన తరగతుల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు యువకులు, మహిళలు మరియు రాబోయే పారిశ్రామికవేత్తలకు మద్దతుగా వార్షిక అవార్డులను అందజేస్తోంది. ఈ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ మధుసూధనాచారి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ , రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు శ్రీ. చిరంజీవులు గారు మరియు శ్రీ. నరహరి గారు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. గత 9 సంవత్సరాలలో లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ భారతదేశం అంతటా 30,000 మందికి పైగా విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడంలో మరియు రూపొందించడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు మరియు భారతదేశం మరియు విదేశాలలో వివిధ పరిశ్రమలలో వారి ఉద్యోగాలను పొందడానికి అవసరమైన ఉపాధి నైపుణ్యాలను అందించడం జరిగింది. 2024 సంవత్సరానికి గాను బెస్ట్ మెంటర్ అవార్డుకు ఎంపిక చేసినందుకు బిఐసిసిఐ జ్యూరీకి మరియు కమిటీకి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు మరియు హైదరాబాద్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేషన్ సెంటర్ టి-హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందించినందుకు ఈటెల రాజేందర్‌గారికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్య మరియు ఉద్యోగావకాశాలలో మార్గనిర్దేశనం కోసం ఎవరైనా విద్యార్థులు మరియు ఉద్యోగ ఆశావాదులు కొంపల్లి లోని లాస్య ఇన్ఫోటెక్ ను సంప్రదించగలరు.



సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 9849577637 / 7330666881.

# ప్రభుత్వం రేవంత్ రెడ్డి జాగీరా

**-ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకు నేను ఇస్తాననడం ఏంటి?**
**-పాలమూరు సభతో ప్రజలకు, రైతులకు ఒరిగింది ఏమీ లేదు**
**-ఆశగా ఎదురుచూసిన రైతులు ఆశ్చర్యపోయారు**
**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, శనివారం పాలమూరులో జరిగిన రైతు పండుగ ఏడాది కాంగ్రెస్ పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు తన సొంత ఇంట్లో నుంచి ప్రజలకు ఇస్తున్నట్లు ఉన్నాయని, ఎవర్ని తొక్కుకుంటూ వెళ్తావు మంత్రులనా,భూములు ఇవ్వని గిరిజనులనా,పుల్లను, నక్కలను తోడేలను చూశాను అంటున్నావు, చూడడం కాదు చేతల్లో చూపించు నీ పనితనం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏదో అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతున్నట్లు మాట్లాడుతున్నాడు అడ్డుపడితే తొక్కుకుంటా పోతా అంటున్నాడు … నిధులివ్వమంటే మంత్రులను తొక్కుకుంటూ పోతాడా ? భూములివ్వని రైతులను తొక్కుకుంటూ పోతాడా ? ఈ బెదిరింపు భాష ఏంటి పాలమూరు బిడ్డగా పాలమూరు మీద నీ ముద్ర ఉండాలంటే కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రతి జిల్లాలో 400 నుండి 500 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి పెట్టింది ఇప్పటికే అక్కడ పలు మిల్లుల ఏర్పాటుకు కొందరు టీఎస్ఐఐసీకి ధరఖాస్తు చేసుకున్నారు అని నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు అని మాజీ మంత్రి ప్రశ్నించారు. లగచర్ల భూముల మీదనే ప్రభుత్వం ఎందుకు మంకుపట్టు పడుతుంది అని ఆయన ధ్వజమెత్తారు. ఫార్మా కాకుంటే ఇంకో విధంగా తప్పకుండా భూములు లాక్కుంటామని గిరిజనుల మీద పడడం సరైన విధానం కాదని, ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతున్న సీఎం రేవంత్రెడ్డి సొంత ఊర్లో కొద్ది రోజుల క్రితం కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మరణం సంధర్భంగా విధించిన ఆంక్షలు ప్రజలు మరిచిపోలేదు. కనీసం పరామర్శకు వెళ్లనివ్వలేదు పాలమూరు వలసలను ఆపి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరును దానిని పచ్చగా చేసింది అని,రేవంత్ రెడ్డి చదువుకున్నప్పుడు వలసల దుస్థితిని ఎదుర్కొన్నది కాంగ్రెస్ పాలనలోనే కదా .. రేవంత్ తండ్రి మరణిస్తే స్నానాలు చేయడానికి నీళ్లు లేవని చెప్పింది రేవంత్ రెడ్డే కదా అని ఆయన ప్రశ్నించారు. పులులు చూశా, నక్కలు చూశా అని రేవంత్ రెడ్డి హూంకరిస్తున్నాడు .. మీ వీరత్వం, ధీరత్వం పనులలో చూయించండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో పలు పంపులు బిగించి సిద్ధంగా ఉన్నాయి .. ఏడాది నుండి దానిలో తట్టెడు మట్టి ఎత్తలేదు ఈ ఏడాది భారీ వర్షాల నేపథ్యంలో వందల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి ఏపీ ప్రభుత్వం క్రిష్ణా నది నుండి శ్రీశైలం ద్వారా తెలుగుగంగ, పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల ద్వారా దాదాపు 400 టీఎంసీల నీటిని తీసుకువెళ్లింది ఇంత పెద్ద ఎత్తున ఈ సారి నీళ్లు వచ్చినా ఈ యాసంగికి సాగు నీరు అందే పరిస్థితి లేదు శ్రీశైలంలో ప్రస్తుతం 130 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి .. మరి భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల కింద సాగు పరిస్థితి ఏంటి ? సంబరాలు చేసిన సీఎం యాసంగి పంటలు వేయాలా ? వద్దా ? రైతులకు ఎందుకు చెప్పి రాలేదు ? ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందు చూపులేదు ఉద్దేశపూర్వకంగా కల్లాలలో ధాన్యం కొనుగోలు చేయకుండా పథకం ప్రకారం దళారులను ఆశ్రయించేలా చేస్తున్నారు ఈ ఏడాదిలో కరంటు అస్థవ్యస్తంగా వచ్చిన కారణంగా, మరి ఇతర కారణాలతో రాష్ట్రంలో 568 మంది మరణాలు నమోదయ్యాయి పత్తి మద్దతుధర రూ.7521 ఉంటే .. సగటున రూ.5 వేలకు రైతులు అమ్ముకున్నారు .. ప్రభుత్వం ఎందుకు రైతుకు మద్దతుధర దక్కేలా చర్యలు తీసుకోలేదు ? మొక్కజొన్నకు ఎందుకు మద్దతుధర దక్కేలా చర్యలు తీసుకోలేదు ? కొనుగోళ్లు, భీమా వంటివి అన్ని ప్రకటనలలో తప్ప క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు అని వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అని హామీ ఇచ్చారు … సన్నాలకు బోనస్ అని తర్వాత చెప్పారు రాష్ట్రంలో 66.78 లక్షల ఎకరాలలో వరి సాగయిందిని ఇందులో 40.55 లక్షల ఎకరాలలో అంటే 61 శాతం సన్నవడ్లను ప్రభుత్వం బోనస్ ఇస్తుందని రైతులు సాగు చేశారు .. ఇందులో 4.5 లక్షల ఎకరాలలో విత్తనపు వెరైటీలను సాగు చేశారు మిగిలిన 36 లక్షల ఎకరాలలో పండిన సన్నాలు మార్కెట్ వస్తాయి అనుకున్నా .. ఎకరాకు సగటు ఉత్పత్తి ప్రకారం 22 క్వింటాళ్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసిందిని

ఈ లెక్కన 80 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రావాలి .. తమ అవసరాల కోసం రైతులు 10 లక్షల మెట్రిక్ టన్నులు ఉంచుకున్నా .. 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి రావాలి ఈ లెక్కన ఏడు కోట్ల క్వింటాళ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చినా రూ.35 వేల కోట్ల బోనస్ అవుతుంది కేసీఆర్ ఇచ్చిన ఎకరాకు రూ.10 వేల రైతుబంధు ఇవ్వడం చేతగాని ప్రభుత్వం రూ.35 వేల కోట్ల బోనస్ ఎక్కడ ఇస్తుంది ? రైతుబంధు ఎగ్గొట్టేందుకు వ్యవసాయ శాఖా మంత్రి ద్వారా మెల్లగా లీకులు ఇస్తున్నది తడిగుడ్డతో మెల్లగా ప్రభుత్వం రైతుల గొంతులు కోస్తున్నది అధికారం కోసం కేసీఆర్ ఒకటి ఇస్తాం అంటే మేము రెండు ఇస్తాం అని చెప్పి మోసం చేశారుఅని. రాష్ట్రంలో ఇప్పటికి మూడు ఎన్ కౌంటర్లు అయ్యాయి .. ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ఆకునూరి మురళి ఎక్కడికి పోయారు ? పదేళ్ల కేసీఆర్ పాలనలో లేని ఎన్ కౌంటర్లు రాష్ట్రంలో పునరుద్దరించబడ్డాయా ? ఈ ప్రభుత్వం ఏదో చేస్తుంది అన్న ఆపోహాలను రైతాంగం విడిచిపెట్టాలని కోరుతున్నాం అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి ఆయన అన్నారు.

# బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన జాటోత్ హుస్సేన్ నాయక్



**కేసముద్రం, డిసెంబర్ 1, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని టిటిడబ్ల్యూయుఆర్ జేసి బాలికల పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టీచర్స్ అందుబాటులో ఉంటున్నారా వివరాలను సేకరించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామి దేవాలయం కు 1.5 కేజీ 3 వెండి విగ్రహాలు విరాళం ప్రకటించిన దుంపల నాగమణి



**మోగలిగిద్ద,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ రోజు మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి దేవాలయంలోని శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతాదేవికి మూడు వెండి విగ్రహాలు చేయించడానికి ముందుకొచ్చిన కీ.శే. దుంపల బోవయ్య ధర్మపత్ని దుంపల నాగమణి/పద్మ/ వారి కుమారులు దుంపల జగన్,దుంపల రమేష్ 1.5 kg వెండి విగ్రహాలు చెయడానికి ఒక లక్ష, యాభై వేల రూపాయలు విరాళం ప్రకటించారు.వారికి, వారి కుటంబసభ్యులకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలన - విజయోత్సవాలలో భాగంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,డిసెంబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్ నగర్ పట్టణంలో పద్మావతి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమనికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హాజరయ్యారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న క్రమంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేయడంలో భాగంగా ఈ రోజు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత 11 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికారు అని పేర్కొన్నారు. ముఖ్యంగా గత 17 సంవత్సరాలుగా పెంచని కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచాము అని తెలిపారు. డీఎస్సీ ద్వారా టీచర్ ల భర్తీ,పారదర్శకంగా బదిలీలు లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, తహశీల్దార్ పార్థసారధి , మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,టౌన్ అద్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%, పెంటయ్య, ఖదీర్, యాదగిరి యాదవ్, మాదవులు,పురుషోత్తం రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,మున్న, మధు ముదిరాజ్,అనిల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**వెల్దండ,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** డిసెంబర్ 1న వెల్దండ మండల పరిధిలో తెలంగాణ రాష్ట్రం కోసం తల ప్రాణాలను అర్పించిన ముదిరాజ్ ముద్దుబిడ్డ పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు. వేల్దండ మండల ముదిరాజ్ సంఘం నాయకులు, నగర్ కర్నూలు జిల్లా మత్స్యకార డైరెక్టర్ కాసారపు వెంకటయ్య, ముదిరాజ్ మహాసభల అధ్యక్షుడు మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ, స్వర్గీయ పోలీస్ కిష్టయ్య తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారని, ముదిరాజ్ సంఘం ఆయన కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ ప్రజలు పోలీస్ కిష్టయ్యను ఎప్పటికీ మరచిపోరని స్పష్టం చేశారు. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి నిర్వహించాలని వెల్దండ మండల ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వం వద్దకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగం, ముదిరాజ్ కృష్ణ, ముదిరాజ్ ఎర్ర శీను, ముదిరాజ్ గణేష్ కుమార్, నిరంజన్, దుర్గయ్య, జంగయ్య, మల్లేష్, విజయ్, ప్రశాంత్, ధనంజ, రమేష్, కొండల్, శ్రీను, ముదిరాజ్ బాలకృష్ణ, శీను తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం

**చారకొండ,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** డిసెంబర్ 2న చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ ప్రొఫెసర్లు మరియు వైద్య విద్యార్థులు కలిసి పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో చారకొండ మండల రైతులు తమ పశువులకు ఎదురయ్యే వివిధ సమస్యలను పరిష్కరించుకోవడానికి సూచనలు పొందారు. శిబిరంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు పశువులకు ఎద రాకపోవడం, ఎదకు సంబంధించిన వ్యాధులు, ఎద నిల్వకపోవడం, చీము కారణం, గర్భశోక సమస్యలు వంటి అనేక వ్యాధులపై వివరంగా విశ్లేషించారు. పశువులకు సంభవించే వివిధ వ్యాధులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి తగిన పరిష్కారాలు తెలిపారు. చారకొండ మండలం పశు వైద్య అధికారి డాక్టర్ ఆర్. శివకుమార్ మాట్లాడుతూ, జూపల్లి గ్రామస్తులు మరియు చుట్టుపక్కల రైతులు ఈ మెగా పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పశువుల ఆరోగ్యం కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**



పాలేరు ఆర్సీ.01డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) గత రెండు రోజుల నుండి వాతావరణంలో కొద్దిగా మార్పులు చోటు చేసుకున్నాయి. తుపాను ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందని,అందువల్ల రైతులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని, ధాన్యం తడవకుండా చూసుకోవాలని కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి తెలిపారు.ఆరబోసిన ధాన్యాన్ని,ప్రత్తిని తడవకుండా పట్టాలు కప్పుకుని తగు జాగ్రత్తలు తీసుకోగలని రైతులకు సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మేడి బాబు**



మఠంపల్లి మండలం ప్రతినిధి (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రఘునాధపాలెం గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతనంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా మేడి బాబు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ కుమార్ సంసోను కందుకూరి రాజు తుళ్లూరి నాగేష్ పిడమర్తి వీరబాబు గోసంగి చక్రవర్తి ఇట్టి కార్యక్రమంలోఅంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# హాస్టల్ విద్యార్థుల భోజనాల్లో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భారీ కుట్రా

**-ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఫుడ్ పాయిజన్ కు ఒడిగట్టిన బిఆర్ఎస్**

**-వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి**



వనపర్తి,1 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) : రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠతనను దెబ్బతీసేందుకు సంక్షేమ గురుకుల హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్ భారీ కుట్ర కు తెరలేపరని వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సంక్షేమ హాస్టళ్ల కార్యదర్శిగా పని చేసిన విషయం తెలిసిందని,ఆయన అప్పట్లో ఫుడ్ కాంట్రాక్టు, వర్కర్స్ ను నామినేట్ పద్దతిలో నియమించడంతో.. ప్రస్తుతం వాళ్లలో కొందరు ఇంకా ఆయన కంట్రోల్ లోనే ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వా న్ని ఎదుర్కొలేని కుచ్చిత బుద్ధి గల బిఆర్ఎస్ నాయకులు వారి విష ప్రయోగాలను విద్యార్థులపై ప్రయోగించడం సిగ్గుచేటన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల విశ్వసనీయత బాగా పెరగడాన్ని జీర్ణించుకోలేని దుర్మార్గులు విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్ర నే ఈ ఫుడ్ పాయిజన్ అని అన్నారు.విషప్రయోగాలను తిప్పి కొడదామని, హాస్టల్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిద్దామని తెలిపారు.వసతి గృహాలను సందర్శిద్దామని,విద్యార్థులతో కలిసి భోజనం చేద్దామని పిలుపునిచ్చారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులందరూ ఆయా మండలాలలోనీ కేజీబివి , ఎస్టీ , ఎస్సి , బీసీ , మైనారిటీవసతి గృహాలతో పాటు గురుకుల విద్యాలయాలను సైతం సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారిలో మనో ధైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే సూచించారు.హాస్టల్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళులు



వర్ధన్నపేట,01డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) మలి దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామం గాంధీ నగర్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 15 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో కుల పెద్దలు అమరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ నాటి మలి దశ ఉద్యమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సెల్ ఫోన్ టవర్ ఎక్కి తన రివాల్వర్ తో కాల్చుకొని తన ప్రాణాలను త్యాగం చేసి యావత్తు తెలంగాణ ప్రజానీకానికి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి అమరుడయ్యారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కిష్టయ్య పాత్ర ఎంతో ఉందని తెలిపారు.ఈ ముదిరాజ్ కుల పెద్దలు పిట్టల భాస్కర్,పిట్టల కుమారస్వామి ,కొండ ఉప్పలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు సుభాష్, కార్యదర్శి భీమరాజు, పండుగ బాబు, పిట్టల ప్రభాకర్,బోల్ల సదానందం, భిక్షపతి, కొమురయ్య, పైడి, యాదగిరి, వీరస్వామి, సీను, కుమారస్వామి, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఐసీసీ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు..


**అతిపిన్న వయస్కుడిగా రికార్డు..**



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్‌గా జై షా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో ఆయన ఐసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడు ఆయనే. గతంలో ఆయన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శిగా పని చేసిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్‌క్లే పని చేసిన విషయం తెలిసిందే. ఆయన నాలుగు సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా కొనసాగారు. జై షా రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఐసీసీ అధ్యక్షుడిగా నియామకమైన భారతీయుడు జై షా. ఇంతకు ముందు దివంగత జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, శశాంక్ మనోహర్, పారిశ్రామికవేత్త ఎన్ శ్రీనివాసన్ ఐసీసీ అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం జై షా ముందు సవాళ్లు ఉన్నాయి. దాయాది దేశం పాక్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఐసీసీ చైర్మన్‌గా ఆయన వ్యవహరిస్తారు ? హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఆ దేశాన్ని ఒప్పించడం సవాల్‌గా మారనున్నది కంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా తనయుడు జై షా క్రికెట్ అడ్మినిస్ట్రేటర్‌గా తన కెరీర్‌ను 2009లో ప్రారంభించింది. అహ్మదాబాద్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ క్రికెట్‌లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పని చేశారు. ఆ తర్వాత సెప్టెంబర్ 2013లో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నియామకమయ్యారు. ఆ తర్వాత 2015లో బీసీసీఐ బోర్డ్ ఫైనాన్స్, మార్కెటింగ్ కమిటీ సభ్యుడిగా చేరారు. 2019 అక్టోబర్‌లో బీసీసీఐ సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించారు. అతిపిన్న వయసులో బీసీసీఐ సెక్రెటరీ బాధ్యతలు తీసుకున్నారు. బీసీసీఐ కార్యదర్శి పదవీకాలంలో సౌరవ్ గంగూలీతో పని చేశారు. ఆ తర్వాత రోజర్ బిన్నీతో కలిసి పని చేశారు. ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడిగా బిన్నీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2022లో ఐదేళ్లపాటు ఐపీఎల్ మీడియా హక్కులను రూ. 48,390 కోట్లకు విక్రయించేలా జై షా కృషి చేశారు. ప్రతి మ్యాచ్ విలువ ఆధారంగా.. ఎన్ఎఫ్ఎల్ తర్వాత ఐపీఎల్ రెండో అత్యంత విలువైన క్రీడగా తీర్చిదిద్దారు. ఇక 2021లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ ఏడాది జనవరిలో మరోసారి ఆయనకే ఏసీసీ బాధ్యతలు అప్పగించారు. నవంబర్ 2022లో ఐసీసీ ఫైనాన్స్ అండ్ కమర్షియల్ అఫైర్స్ సబ్-కమిటీకి చీఫ్‌గా నియామకమయ్యారు. కామన్వెల్త్ గేమ్స్ తదితర ఈవెంట్లలో క్రికెట్‌ని చేర్చడంలో కీలకపాత్ర పోషించారు.

## ధోనీ కోసమే చెన్నైకి ఆడాలనుకున్నా

**టీమిండియా స్టార్ పేసర్ దీపక్ చాహర్**



మహేంద్ర సింగ్ ధోనీ కోసమే చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లాలనుకున్నానని టీమిండియా స్టార్ పేసర్ దీపక్ చాహర్ తెలిపాడు. తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ ఎంపికైనప్పుడు తనకు ధోనీ అండగా నిలిచాడని, అందుకే ఆ జట్టులోకి వెళ్లాలనుకున్నాని చెప్పాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో దీపక్ చాహర్‌ను ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. దీపక్ చాహర్ కోసం రూ. 9 కోట్ల వరకు బిడ్ వేసిన సీఎస్‌కే ఆ తర్వాత వెనకడుగు వేసింది. 6 ఏళ్ల పాటు చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడిన దీపక్ చాహర్.. మొత్తం 76 మ్యాచ్‌ల్లో 76 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో నిలకడగా వికెట్లు తీస్తూ ఆ జట్టుకు శుభారంభాలు అందించాడు. ఈ క్రమంలోనే దీపక్ చాహర్‌ను తిరిగి కొనుగోలు చేసేందుకు చెన్నై ప్రయత్నించింది. తాజాగా ఈ వ్యవహారంపై ఓ యూట్యూబ్ చానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన దీపక్ చాహర్.. సీఎస్‌కే తనను కొనుగోలు చేయకపోవడానికి గల కారణాన్ని వెల్లడించాడు. మెగా వేలంలో రెండో రోజు తన పేరు రావడం, అప్పటికే చెన్నై పర్స్ వాల్యూ తగ్గడంతోనే కొనుగోలు చేయలేకపోయిందన్నాడు. చెన్నైని వీడటం బాధగా ఉందని చెప్పాడు. 'చెన్నైకి ఎంపికైన ఆరంభంలో మహీ భాయ్ అండగా నిలిచాడు. అందుకే ఆ జట్టుకు ఆడాలనుకున్నా. కానీ మెగా వేలంలో నా పేరు రెండో రోజు వచ్చింది. దాంతో సీఎస్‌కే నన్ను కొనుగోలు చేయడం కష్టమని భావించా. అయినా ఆ జట్టు నా కోసం ప్రయత్నించింది. రూ. 13 కోట్ల పర్స్ వాల్యూలో రూ. 9 కోట్ల వరకు బిడ్ వేసింది.

# స్పోర్ట్స్

## ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ XI జట్టుపై భారత్ గెలుపు



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ XI జట్టుతో జరిగిన వామప్ మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో నిర్ణీత 46 ఓవర్లలో భారత్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. అంతముందు 43.2 రెండు ఓవర్లకు ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ XI టీమ్ 240 పరుగులు మాత్రమే చేయగలిగింది ంండు రోజులపాటు ఈ వామప్ మ్యాచ్ జరగాల్సి ఉండగా.. తొలిరోజు పూర్తిగా వర్షం కారణంగా తుడిచిపెట్టుకుపోయింది. రెండో రోజు 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు ఇరు జట్ల కెప్టెన్‌లు ఒప్పుకున్నారు. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటి మళ్లీ వర్షం అంతరాయం కలిగించింది. తర్వాత వర్షం తెరపినీయడంతో మ్యాచ్‌ను 46 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ జట్టు 43.2 ఓవర్లలో 240 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్ (107), హన్నో జాకబ్స్ (60), జాక్ క్లేటన్ (40) రాణించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టు నడ్డి విరిచాడు. ఆకాష్ దీప్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన భారత్ 46 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 257 పరుగులు చేసింది. శుభ్‌మాన్ గిల్ (50), యశస్వి జైస్వాల్ (45), నితీశ్ రెడ్డి (42), వాషింగ్టన్ సుందర్ (42), కేఎల్ రాహుల్ (27), రవీంద్ర జడేజా (27) రాణించారు. ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ టీమ్ బౌలర్ చార్లీ అండర్సన్ రెండు వికెట్లు తీశాడు.